**Dr J Venkata Ramana**, Assistant Professor called for Keynote speaker on Business Analytics at Aditya Business School, Kakinada on 6th December 2023.

# బిజినెస్ అనలిటిక్స్ కోర్సుతో అపార అవకాశాలు : డాక్టర్ జె. వెంకటరమణ




రాజమహేంద్రవరం, డిశంబర్ 07 (కోస్తా సమయం) : స్థానిక ఆదిత్య బిజినెస్ స్కూల్లో గురువారం బిజినెస్ అనలిటిక్స్ యూజింగ్ ఆర్ లాంగ్వేజ్ మీద వర్క్ షాప్‌ను నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డి. రామకృష్ణ తెలియజేశారు. ఈ వర్క్ షాప్‌కి వక్తగా కేఎల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.వెంకటరమణ విచ్చేసి మేనేజ్మెంట్ విద్యార్థులు డేటా, ఇన్ఫర్మేషన్, ఎనాలసిస్ మొదలగు ఏరియాలలో తర్ఫీదు పొందవలసిన అవసరం ఎంతో ఉన్నదని, రానున్న రోజులలో ఎనలిటిక్స్ మీద అపార అవకాశాలు లభిస్తాయని, వాటిని విద్యార్థి దశ నుంచే నేర్చుకోవాలని తద్వారా బహుళ జాతీయ కంపెనీలు మరియు స్వదేశీ కంపెనీలు ఉపాధి కల్పనతోపాటు అత్యధిక వేతనాలను అందిస్తాయని, విద్యార్థులు ఇటువంటి నూతన కోర్సులలో సర్టిఫికెట్ లేదా పీజీ ప్రోగ్రాం చేయడం ద్వారా అత్యున్నత స్థానాలను కైవసం చేసుకోవడానికి వీలు ఉంటుందని అన్నారు. వర్క్ షాప్‌లో భాగంగా విద్యార్థులు ఆర్ లాంగ్వేజ్ మీద ప్రోగ్రామ్స్ను డిజైన్ చేసి, ఔట్పుట్స్ను చూపించి వర్క్ షాప్ సర్టిఫికెట్లను పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు బీబీఏ దశలోనే ఎనలిటిక్స్‌లో తర్ఫీదు పొందడం ద్వారా నిర్ణయీకరణ శక్తి మరియు సామర్థ్యం పెరుగుతాయని, కంపెనీలలో డేటా ఆధారిత నిర్ణయాలను తీసుకోవడం మరింత సులభతరం అవుతుందని అన్నారు. ఈ వర్క్ షాప్ నిర్వహించినందుకు కళాశాల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మరియు సెక్రటరీ డాక్టర్ ఎన్ సుగుణ రెడ్డి, జి వెంకటరమణని అభినందించారు. ఇటువంటి వర్క్ షాప్స్ వల్ల విద్యార్థులు నూతన అంశాల మీద జ్ఞానాన్ని పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.